ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :157 గురువారం ఏప్రిల్ 2 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# బ్రోకర్ లేకుండా పని జరగదు...

## ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో


**మామ్ముళ్ల మత్తులో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం.. ప్రతిఫైల్‌కు కోడ్ లేకపోతే కదలని పరిస్థితి.. ఆ రవాణా శాఖ కార్యాలయంలో**




(తెలంగాణ స్టేట్ బ్యూరో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ)// మన ప్రజా ప్రతినిధి దినపత్రిక కథనంలో భాగంగా: నల్లగొండ జిల్లా మిరియాలగూడ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ధ్రువ పత్రాలు సక్రమంగా ఉన్నా, ఈ కార్యాలయంలో 'కోడ్' లేకపోతే ఏ పని కూడా ముందుకు కదలడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ అధికారులు దరఖాస్తు ముందు భాగాన్ని చూడరని, దరఖాస్తు వెనుక భాగంలో ఉన్న కోడ్ నెంబర్ ఆధారంగానే ఫైల్ భవిష్యత్తు నిర్ణయమవుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.. **కోడ్ ఉంటే వేగం..కోడ్ తప్పితే ఫైల్ మూలకు.. పెట్టేస్తారు**ప్రతి ఫైల్‌కు ఒక కోడ్ వేయడం, ఆ కోడ్ ఆధారంగానే పనులు జరపడం ఈ కార్యాలయంలో ఆనవాయితీగా మారిందని సమాచారం. సరైన కోడ్ ఉంటే లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు చకచకా పూర్తవుతున్నాయి.అయితే కోడ్ తప్పు అయితే ఎన్ని రోజులు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా ఫైళ్లు మూలకు పడిపోతున్నాయని బాధితులు చెబుతున్నారు. **బ్రోకర్ లేకుండా పని జరగదా..?** కార్యాలయానికి నేరుగా వెళ్లే దరఖాస్తుదారులను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తు కౌంటర్‌లోని ఉద్యోగే"మీ బ్రోకర్ ఎవరు?"అని ప్రశ్నిస్తూ, ఆ పేరు కోడ్ రూపంలో దరఖాస్తు వెనుక రాయమని సూచిస్తున్నట్లు సమాచారం.బ్రోకర్ ద్వారా వెళ్తేనే పని పూర్తవుతుండగా, నేరుగా వచ్చిన వారి దరఖాస్తులు ఏదో ఒక కారణంతో మూలకు పడేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.








**ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్** ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో పనికి ఒక్కో అధికారిని కలవాల్సి వస్తోందని, డబ్బులు చెల్లిస్తేనే ఫైళ్లు ముందుకు కదులుతున్నాయని బాధితులు చెబుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ధ్రువపత్రాలు ఉన్నా, డబ్బులు ఇవ్వకపోతే పని జరగడం లేదన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. డ్రైవింగ్ రాకున్నా ఏం పర్వాలేదు మీకు లైసెన్సులు కావాలా మేము ఉన్నాం! అంటున్న ఆ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ?డ్రైవింగ్ సరిగా రాకపోయినా, వాహనం లేకపోయినా బ్రోకర్ల ద్వారా లైసెన్సులు జారీ అవుతున్నాయన్న ఆరోపణలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. టూ వీలర్, ఫోర్ వీలర్ మాత్రమే కాకుండా హెవీ వెహికల్ లైసెన్సులు కూడా దళారుల ద్వారానే వస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. **అధికారుల కనుసన్నల్లోనే ఈ దందా..?** ఈ వ్యవహారం మొత్తం , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కనుసన్నల్లోనే సాగుతుంది..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కింది స్థాయి ఉద్యోగులతో పాటు అధికారులు కూడా ఏజెంట్లతో చేతులు కలిపి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. **ఏజెంట్ల హవా.. అక్రమ ఆదాయం**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయం పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతూ, అక్రమ ఆదాయాన్ని స్థాయి మేరకు వాటాలుగా పంచుకుంటున్నారన్న ప్రచారం సాగుతోంది. ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుంచి అధికారి వరకు యథేచ్ఛగా కొనసాగుతుందనేది బహిరంగ రహస్యంగా మారింది. **ఓవర్‌లోడ్ లారీల నుంచి భారీగా నెలవారీ వసూళ్ల ముడుపు** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే భారీ లారీలు ఓవర్ లోడ్‌తో తిరుగుతున్నా సరైన తనిఖీలు జరగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో చెకింగ్ పేరుతో డబ్బులు వసూళ్లు చేస్తున్న రవాణా శాఖ అధికారులు లారీ యజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీని వల్ల రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించి,విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులతో మిర్యాలగూడ రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రజలు కోరుతున్నారు.. మరో సంచలనాత్మక కథనంతో మీ ముందుకు అతి త్వరలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

# తిమ్మకుపల్లి గ్రామంలో కమిషనర్‌కు ఘన స్వాగతం



మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 01):రాయపోల్ మండలం కేంద్రంలో ప్రజలుపోలీసుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న “మన పోలీస్ మన ఊరు“ కార్యక్రమం బుధవారం తిమ్మక్‌పల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించి, మొక్కలు నాటారు.కమిషనర్ గ్రామానికి విచ్చేయగా గ్రామస్తులు బ్యాండు మేళా, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం పెద్దమ్మ దేవాలయం పరిసరాల్లో మొక్కలు నాటారు.తర్వాత స్థానిక ప్రాథమిక పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థులకు నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నపాటి ఘటనలను ముందుగానే గుర్తించి నివారించడంలో సీసీ కెమెరాలు కీలకమని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు కుశాల్కర్, సుభాష్ చంద్రబోస్, ఆయేషా, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, సీఐ లతీఫ్, ఎస్ఐ కుంచం మానస, గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# ఆటపాటలతో ఆకట్టుకున్న చిన్నారులు



మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 01):రాయపోల్ మండలం కేంద్రంలో ప్రజలుపోలీసుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న “మన పోలీస్ మన ఊరు“ కార్యక్రమం బుధవారం తిమ్మక్‌పల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించి, మొక్కలు నాటారు.కమిషనర్ గ్రామానికి విచ్చేయగా గ్రామస్తులు బ్యాండు మేళా, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం పెద్దమ్మ దేవాలయం పరిసరాల్లో మొక్కలు నాటారు.తర్వాత స్థానిక ప్రాథమిక పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించి విద్యార్థులకు నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నపాటి ఘటనలను ముందుగానే గుర్తించి నివారించడంలో సీసీ కెమెరాలు కీలకమని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని తెలిపారుఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు కుశాల్కర్, సుభాష్ చంద్రబోస్, ఆయేషా, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, సీఐ లతీఫ్, ఎస్ఐ కుంచం మానస, గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# కొత్త డీలర్ షాప్ ఇవ్వాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు కృష్ణా నాయక్ డిమాండ్



అక్కన్నపేట మండలం ఏప్రిల్ మనప్రజాప్రతినిధి01): అక్కన్నపేట మండలంమా మైసమ్మ వాగు తండా గ్రామంలో రేషన్ బియ్యం ఇవ్వాలి అనేది మా గ్రామ ప్రజల దశాబ్దాల కోరిక నెరవేరిందని మా గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగినది రేషన్ ప్రజా పంపిణీ స్టార్ట్ అయినప్పుడు మొదటిసారిగా మా గ్రామం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామవరం గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకునేవారట దాని తర్వాత కొంతకాలానికి మా గ్రామం నుండి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండిపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకునేవారట ఇప్పుడు మా గ్రామం నుండి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కుందనవానిపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకుంటున్నాము. అయితే ఒంటరి మహిళలు వికలాంగులు వృద్ధులు వితంతు మహిళలు మరియు సొంత వాహనాలు లేని వారు ఇంత దూరం వెళ్లి ఈ రేషన్ బియ్యం తీసుకురావడం చాలా ఇబ్బంది అవుతుందని నేను సర్పంచ్ గా గెలిచిన తర్వాత నా దృష్టికి తీసుకు వచ్చారు మా గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ గారికి మరియు ఆర్డీవో గారికి మండల ఎమ్మార్వో గారికి తెలియజేశాను వారు కూడా వెంటనే స్పందించి నూతనంగా ఏర్పడ్డ మా గ్రామాల దగ్గరికి వచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని కొత్త రేషన్ షాపులు మంజూరయ్యే వరకు మా సమస్యకు స్పందించి మాకు ఒక ఆర్డర్ కాపీని కూడా ఇవ్వడం జరిగినది అందులో భాగంగానే ఈరోజు మా గ్రామనికి వచ్చి రేషన్ బియ్యం ఇవ్వడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మైసమ్మ తండా గ్రామ సర్పంచ్ అక్కన్నపేట మండల సర్పంచ్లపురం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ తెలియజేయడం జరిగినది

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డును పరిసరాలను, క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని , ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రి లో ఎంత మంది పనిచేస్తున్నారని,సిబ్బంది సంఖ్య, వారి హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది విధిగా విధులకు హాజరు నమోదు చేసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని డైలీ అటెండెన్స్ లాగిన్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ప్రతి రోజు ఓపి (ఔ)కి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సరిగా నిర్వహించాలనీ, ప్రతి రోగి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.ఆసుపత్రి లో అవసరమైన ఔషధాలు సరిపడా ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి మనోహర్,వైద్యఅధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

సదాశివపేట టౌన్ రిపోర్టర్ (మన ప్రజా ప్రతినిధి ):సదాశివపేటలో హనుమాన్ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భట్కరి ప్రభు ఆధ్వర్యంలో మందిరంలో పూజలు, స్వామివారికి అభిషేకాలు, డోలారోహణం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీఅన్న ప్రసాద వితరణ భట్కరి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం హనుమాన్ శోభా యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందాలని భట్కరి ప్రభు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# అర్థిక సహాయం

మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 01:చేగుంట పట్టణ కేంద్రం లో గల ఆలయాలకు ప్రతి నెల ధూప,దీప నైవేద్యాల కోసం (పూజా సామాగ్రి కోసం )తాను ఇచ్చిన మాట ప్రకారం చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ బుధవారం రోజున శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం పూజారి వాసుదేవా చారి కి ఎనిమిది వేల రూపాయలు, మహంకాళి అమ్మవారి దేవాలయానికి ఐదు వెల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కాసం శంకర్ పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా శోభయాత్ర



సదాశివపేట టౌన్ రిపోర్టర్ (మన ప్రజా ప్రతినిధి :హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా గురువారం సాయంత్రం హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శోభయాత్ర శాంతియుతంగా జరపాలని ఆలయ కమిటీ సభ్యులకు డిఎస్పి సత్తయ్య గౌడ్ సూచించారు.శోభయాత్ర జరిగే వీధులను డి.ఎస్.పి, సీఐ వెంకటేశం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పి సత్తయ్య గౌడ్ ను సీఐ వెంకటేశను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, చిన్న పటేల్, పవన్ గౌడ్, ఆశి రెడ్డి, భట్కరి ప్రభు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందజేసిన కందికట్కూర్ గౌడ సంఘం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 01 ఏప్రిల్ :ఇల్లంతకుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం ప్రతి గ్రామ గౌడ సంఘం నుంచి విరాళాలు సేకరించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, పోత్తూర్ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్ తదితర నాయకులు జవారిపేట గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు తిరుపతి గౌడ్, సభ్యులు మెరుగు భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్‌లతో కలిసి కందికట్కూర్ గ్రామ గౌడ సంఘాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కందికట్కూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవి, చిక్కిళ్ల లక్ష్మణ్ గౌడ్, దొమ్మాటి శ్రీనివాస్, దొమ్మాటి వెంకన్న, దుమ్మాటి దేవయ్య, నరేష్, నర్సయ్య, రాచకొండ రోశయ్య, ముత్యం రాములు, తాళ్లపెల్లి కిషన్, తాళ్లపల్లి లక్ష్మీరాజ్యం, రాచకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ కంపెనీల ధోరణిని నిరసిస్తూ చికెన్ షాపుల బంద్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 01,:తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం చేగుంట చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణం లో ఉన్న చికెన్ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ చేసి నిరసన గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌల్ట్రీ కంపెనీలు,రిటైల్ వ్యాపారులకు ఇచ్చే మార్జిన్‌ను భారీగా తగ్గించడం వల్ల తాము తీవ్ర నష్టాల్లో ఉన్నామని, దుకాణాల అద్దెలు, కరెంటు బిల్లులు, కార్మికుల జీతాలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు సతీష్, వార్డు సభ్యులు ఆరిఫ్ మొహమ్మద్ శకీల్, మహమ్మద్ సలీం, మహమ్మద్ కలీం, హామీద్, కటిక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు సరిగ్గా రాని హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవలి

మనప్రజాప్రతినిధి//మెదక్..:కలెక్టర్ ఆఫీసులో కుర్చిలకే పరిమితం అవుతున్న జిల్లా వెల్ఫార్స్ పై తుంగలో తొక్కేస్తున్న మెనూ, అడిగితే విద్యార్థుల పై కన్నెర్ర చేస్తున్న వార్డెన్లు పై చర్యలు తీసుకోవాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు మెదక్ జిల్లాలో హాస్టళ్ల మెదక్ జిల్లా:- మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఏప్రిల్ తేదీ:-1/4/26: సమస్యలు పరిష్కారం చూపే దిశగా అధికారులు చూడటం లేదనీ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ప్రకటన ద్వారా తెలియజేస్తూ జగన్ మాట్లాడుతూ..... మెదక్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, వేలపర్స్ తమ కూర్చిలకే పరిమితం అవుతున్నరని జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండల ప్రాంతంలో వున్న హాస్టల్లో వార్డెన్లు విధులకు సరిగ్గా రావడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు, హాస్టల్ అనేది పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఒక ఆశ్రమం, అలాంటి చోట వార్డెన్లు సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కొన్ని హాస్టల్లో దోమ తెరలు లేవని, కిటికీలు,

# ముడుపులు చెల్లించడానికి కొండగట్టుకు హనుమాన్ స్వాములు పాదయాత్ర



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 01:చేగుంట మండలం చందాయిపేట వీర హనుమాన్ దేవాలయం నుండి జగిత్యాల జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధికి బుధవారం రోజు హనుమాన్ స్వాములు,భక్తులు పాదయాత్ర బయలుదేరారు. మండల గురుస్వాములు అన్నం మల్లేష్, సిరిసిల్ల సిద్ధిరాములు, చాకలి గోపాల్, ఆనందాస్ ఆంజనేయులు, మధు, అవుబోతు స్వామి, అన్నం ఆంజనేయులు, తుమ్మ ఈశ్వర్,ఈ ఆధ్యాత్మిక యాత్రను చేపట్టారు. గురుస్వామి అన్నం మల్లేష్ మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, స్వామివారి కృపాకటాక్షాల కోసం తాము 18 మంది మాలధారులము కలిసి ఈ పాదయాత్ర సంకల్పించినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి నాటికి క్షేత్రానికి చేరుకుని స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటామని ఆయన పేర్కొన్నారు. గ్రామం నుండి బయలుదేరిన భక్తులకు గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు



(మన ప్రజా ప్రతినిధి ఎప్రిల్ 01): రాయపోల్ మండలం కేంద్రంలో ప్రజలతో పోలీసుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'మన పోలీస్ మన ఊరు' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని పర్యావరణం పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు, క్రీడోత్సవాలు ప్రారంభోత్సవం, మొక్కలు నాటారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ గ్రామానికి విచ్చేయగా గ్రామస్తులు బ్యాండు మేళా, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామంలో 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. అలాగే పెద్దమ్మ దేవాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించి, విద్యార్థులకు నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న చిన్నపాటి ఘటనలను ముందుగానే గుర్తించి నివారించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణ కూడా ముఖ్యమని తెలిపారు. పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం పనిచేస్తుందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని, అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు కుశాల్కర్, సుభాష్ చంద్రబోస్, ఆయేషా, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, సీఐ లతీఫ్, స్థానిక ఎస్ఐ కుంచం మానస, గ్రామ సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యను త్వరగా పరిష్కరించిన కౌన్సిలర్ సదానందం





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజక వర్గం,చేర్యాల మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డు పరిధిలోని కుడిచెరువు వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లడానికి ఉపయోగించే దారి చాలా కాలంగా అధ్వానంగా ఉన్నది.రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు, ముఖ్యంగా రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈ సమస్యను గమనించిన తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ వీరబత్తిని సదానందం వెంటనే స్పందించి,జేసీబీ సహాయంతో దారిని చదును చేయించారు.రైతులు రాత్రి సమయంలో కూడా సులభంగా,సురక్షితంగా పొలాలకు వెళ్లి రావడానికి దారి సరి చేయడం జరిగింది.రోడ్డును మరమ్మత్తులు చేయడంతో ఆ ప్రాంతంలోని రైతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తు,కౌన్సిలర్ సదానందం ని అభినందించారు.

# ఏప్రిల్ ఫస్ట్ రైతులకు, కార్మికులకు, చీకటి రోజు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, రైతులకు వ్యతిరేకంగా నూతన విత్తన చట్టాన్ని, నూతన విద్యుత్ బిల్లును,కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను,వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా విబిజి రాంజీ పథకాన్ని సవరించి ఈరోజు నుంచి అమలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు,వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాల్లో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వానికి పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలని తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు.బుధవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ఉత్పత్తి శక్తులైన రైతాంగం పైన కార్మిక లపైన వ్యవసాయ కూలీల పైన పగబట్టినట్టు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని వారి హక్కులను కాలరాస్తూ కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చి పనిగంటలను ఎనిమిది నుంచి పన్నెండు గంటల వరకు అమలు చేయాలని చూస్తున్నదని కనీస వేతనాలను ఇరవై ఆరు వేలు అమలు చేయకుండా చట్టాలను సవరిస్తున్నదని రైతులకు నూతన విత్తన చట్టాన్ని నూతన విద్యుత్తు బిల్లును తెచ్చి రైతాంగానికి ఉచిత కరెంటు వర్తించకుండా చేయబోతుందని, విత్తన కంపెనీలను బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టే రకంగా చట్టాలను సవరించిందని,వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని సవరించి బివిజి రాంజీ అనే పేరుతో నిధులు తగ్గించి ఫోటో అప్డేట్ విధానాన్ని తెచ్చి వ్యవసాయ కూలీలకు పనులు దొరకకుండా చేస్తుందని రైతుల,కార్మికుల, వ్యవసాయ కూలీల కు బడ్జెట్లో నిధులు పూర్తిగా తగ్గించి రైతుల కార్మికుల వ్యవసాయ కూలీల కుటుంబాల్లో చీకటి నింపే విధంగా చేయడానికి పూనుకున్నదని కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాల పైన దేశవ్యాప్తంగా రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ఏకమై పోరాటాలతో ఈ మతోన్మాద ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిస్తూ అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధం కారణంగా భారతదేశంలో నిత్యవసర వస్తువులైన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ కొరత ఏర్పడి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం కారణంగా పేద మధ్యతరగతి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భారత దేశ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతుంటే భారత ప్రధాని మోడీ యుద్ధం పట్ల నోరు మెదపడం లేదని ఈ విధానం సరైంది కాదని రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వ విధానాల ను ఎదుర్కోవడంలో పేద మధ్యతరగతి ప్రజలతో పాటు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు ఇప్పకాయల శోభ,రాళ్ల బండి నాగరాజు,పోలోజు శ్రీహరి,రేపాక కుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సిరెడ్డి,బిఏ సిద్దులు, తుత్పత్తి రాజు,కుమార్, నంగి మైసయ్య,తుమ్మలపల్లి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఉచిత దంత వైద్య శిబిరం






హుస్నాబాద్ ఏప్రిల్.//మనప్రజాప్రతినిధి. 01:హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో డాక్టర్ భరద్వాజ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు,వారి తల్లిదండ్రులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ భరద్వాజ్ దంత సమస్యలు వాటి నివారణ పద్ధతులు, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే దంత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, కార్యదర్శి సాంబశివ, పాఠశాల అధ్యక్షులు గౌరి శెట్టి ప్రకాష్, కార్యదర్శి బబ్బుల రవీందర్, కోశాధికారి బొమ్మగాని సతీష్, సభ్యులు మాడిశెట్టి హేమలత, సమితి కార్యదర్శి కనపర్తి సత్యనారాయణ, ప్రధానాచార్యులు పాలారం శ్రీలత, ఉపాధ్యాయులు మరియు మాతాజీలు పాల్గొన్నారు.డాక్టర్ భరద్వాజ్ చేసిన ఉచిత సేవలను గుర్తించి పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు సత్కరించారు




# విధులకు సరిగ్గా రాని హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవలి



మనప్రజాప్రతినిధి//మెదక్..:కలెక్టర్ ఆఫీసులో కుర్చిలకే పరిమితం అవుతున్న జిల్లా వెల్ఫార్స్ పై తుంగలో తొక్కేస్తున్న మెనూ, అడిగితే విద్యార్థుల పై కన్నెర్ర చేస్తున్న వార్డెన్లు పై చర్యలు తీసుకోవాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు మెదక్ జిల్లాలో హాస్టళ్ల మెదక్ జిల్లా:- మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఏప్రిల్ తేదీ:-1/4/26: సమస్యలు పరిష్కారం చూపే దిశగా అధికారులు చూడటం లేదనీ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ప్రకటన ద్వారా తెలియజేస్తూ జగన్ మాట్లాడుతూ..... మెదక్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, వేలపర్స్ తమ కూర్చిలకే పరిమితం అవుతున్నరని జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండల ప్రాంతంలో వున్న హాస్టల్లో వార్డెన్లు విధులకు సరిగ్గా రావడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు, హాస్టల్ అనేది పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఒక ఆశ్రమం, అలాంటి చోట వార్డెన్లు సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కొన్ని హాస్టల్లో దోమ తెరలు లేవని, కిటికీలు, లేక అట్టలతో సరిపెట్టుకుంటున్నారని అన్నారు. బాత్రూమ్లు కంపు కొడుతున్నాయని విద్యార్థులకు సాయంత్రం ఇచ్చే స్నాక్స్ మేను ప్రకారం ఇవ్వకుండా బిస్కెట్ తో సరి పెడుతున్నారని అన్నారు జిల్లాలో ఏ హాస్టల్లో చూసిన ఇదే పరిస్థితి వుందని ఇంత వరకు స్పెషల్ జిల్లా ఆఫీసర్ పర్యవేక్షణ లేదనీ దీని వలన హాస్టల్ వర్డెన్లకు ఇష్ట రాజ్యాం అయిపోయిందని కావున జిల్లా కలెక్టర్ ఉన్నంత అధికారుల పై చర్యలు తీసుకోవలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ఉగాది మహానంది పురస్కారం అందుకున్న సామాజికవేత్త దూడం నాగభూషణం



హుస్నాబాద్. ఏప్రిల్. మన ప్రజా ప్రతినిధి. 01:హుస్నాబాద్‌కు చెందిన ప్రముఖ సామాజికవేత్త దూడం నాగ భూషణం తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక ఉగాది-మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా హుస్నాబాద్ బాధ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, నాగభూషణం ని హుస్నాబాద్‌లో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.అలయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దూడం నాగభూషణం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి వెంకటరమణ, గాజుల భగవాన్, వెల్దండి లక్ష్మీపతి, భాస్కర్, చింతకింది శ్రీనివాస్, వెంకటనారాయణ, సాదుల యాదగిరి, గణపతి తదితరులు పాల్గొన్నారు.